


# సిలువ – విలువ

***దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక!***

**మూలవాక్యం:** *లూకా 14:27* **మరియు ఎవడైనను తన సిలువను మోసికొని నన్ను వెంబడింపని యెడల వాడు నా శిష్యుడు కానేరడు.**

1. **సిలువ ద్వారా క్షమాపణ, విజయము:**

   **కొలొస్స 2: 13-15** మరియు అపరాధముల వలనను, శరీరమందు సున్నతిపొందక యుండుటవలనను, మీరు మృతులై యుండగా, దేవుడు వ్రాతరూపకమైన ఆజ్ఞల వలన మన మీద ఋణము గాను మనకు విరోధముగాను నుండిన పత్రమును మేకులతో సిలువకు కొట్టి దానిమీది చేవ్రాతను తుడిచి వేసి, మనకు అడ్డము లేకుండ దానిని ఎత్తి వేసి మన **అపరాధములనన్నిటిని క్షమించి,** ఆయనతో కూడ మిమ్మును జీవింప చేసెను;ఆయన ప్రధానులను అధికారులను నిరాయుధులనుగా చేసి, **సిలువ చేత జయోత్సవముతో** వారిని పట్టి తెచ్చి బాహాటముగా వేడుకకు కనుపరచెను.

2. **సిలువ - దేవుని శక్తి:**

   **1 కొరింథి 1:18** **సిలువను గూర్చిన వార్త, నశించుచున్న వారికి వెర్రి తనము గాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి.**

   **రోమా 1:16** సువార్తను గూర్చి నేను సిగ్గుపడు వాడను కాను ఏలయనగా నమ్ము ప్రతివానికి మొదట యూదునికి, గ్రీసుదేశస్థునికి కూడ రక్షణ కలుగ జేయుటకు **అది దేవుని శక్తియై యున్నది.**

3. **సిలువ వలన సమాధానము:**

   **ఎఫెసి 2:16** తన సిలువ వలన ఆ ద్వేషమును సంహరించి, దాని ద్వారా వీరిద్దరిని ఏకశరీరముగా చేసి, **దేవునితో సమాధాన** పరచవలెనని యీలాగు చేసెను గనుక ఆయనయే మనకు సమాధానకారకుడై యున్నాడు.

   **కొలస్స 1:20** ఆయన సిలువ రక్తము చేత సంధిచేసి, ఆయన ద్వారా సమస్తమును, అవి భూలోకమందున్నవైనను పరలోకమందున్నవైనను, వాటినన్నిటిని ఆయనద్వారా తనతో సమాధాన పరచుకొనవలెననియు తండ్రి అభీష్టమాయెను.

4. **సిలువ విధేయతకు, హెచ్చింపుకు సూచకం:**

   **ఫిలిప్పి 2:8,9** మరియు, ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా **సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను.** అందుచేతను **పరలోకమందున్నవారిలో గాని, భూమి మీద ఉన్నవారిలో గాని,**




5. **సిలువ ద్వారా సింహాసనము:**

**హెబ్రీ 12:2** మనము కూడ ప్రతి భారమును, సుళువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించు వాడునైన యేసు వైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదముఆయన తనయెదుట ఉంచబడిన ఆనందము కొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి, సిలువను సహించి, **దేవుని సింహాసనము** యొక్క కుడి పార్శ్వమున ఆసీనుడై యున్నాడు.

6. **సిలువ భక్తుల అతిశయము:**

**గలతీ 6:14** అయితే మన ప్రభువైన యేసుక్రీస్తు సిలువ యందు తప్ప మరి దేని యందును **అతిశయించుట** నాకు దూరమవును గాక; దానివలన నాకు లోకమును లోకమునకు నేనును సిలువ వేయబడియున్నాము.

**గలతీ 2:20** నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడి యున్నాను; ఇకను జీవించు వాడను నేను కాను, క్రీస్తే నా యందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి నా కొరకు తన్ను తాను అప్పగించు కొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసము వలన జీవించుచున్నాను.

7. **సిలువ చాలిన కృప:**

**2 కొరింథి 12:9** అందుకు **నా కృప నీకు చాలును**, బలహీనత యందు నాశక్తి పరిపూర్ణమగు చున్నదని ఆయన నాతో చెప్పెను కాగా క్రీస్తు శక్తి నా మీద నిలిచి యుండు నిమిత్తము, విశేషముగా నా బలహీనతలయందే బహు సంతోషముగా అతిశయపడుదును.

8. **సిలువ జయోత్సవము**

**కొలొస్సి 2:15** ఆయనతోకూడ మిమ్మును జీవింపచేసెను;ఆయన ప్రధానులను అధికారులను నిరాయుధులనుగా చేసి, **సిలువ చేత జయోత్సవముతో** వారిని పట్టి తెచ్చి బాహాటముగా వేడుకకు కనుపరచెను.

**ప్రాముఖ్యత:**

1. **గలతీయులకు 2:20** **నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడియున్నాను**; ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు నేనిప్పుడు .శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నా కొరకు తన్ను తాను అప్పగించుకొనిన దేవుని కుమారునియందలి విశ్వాసము వలన జీవించుచున్నాను.
2. **గలతీయులకు 5:24** **క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను దురాశలతోను సిలువవేసియున్నారు.**




3. **గలతీయులకు 6:14** అయితే మన ప్రభువైన యేసుక్రీస్తు సిలువయందు తప్ప మరి దేనియందును అతిశయించుట నాకు దూరమవును గాక; దానివలన నాకు లోకమును లోకమునకు నేనును సిలువ వేయబడియున్నాము
4. **రోమీయులకు 6:6** ఏమనగా మనమికను పాపమునకు దాసులము కాకుండుటకు పాపశరీరము నిరర్థకమగునట్లు, మన ప్రాచీన స్వభావము ఆయనతో కూడ సిలువవేయబడెనని యెరుగుదుము.

**హెచ్చరిక:**

**ఫిలిప్పీయులకు 3:18**

**అనేకులు క్రీస్తు సిలువకు శత్రువులుగా నడుచుకొనుచున్నారు**; వీరిని గూర్చి మీతో అనేక పర్యాయములు చెప్పి యిప్పుడును ఏడ్చుచు చెప్పుచున్నాను.